నిజామాబాద్ | కామారెడ్డి
వార్త




# ఆటలా.. ఎక్కడ..?

* క్రీడలు లేవు..

క్రీడాకారులు లేరు..

* అలంకార ప్రాయంగా క్రీడా ప్రాంగణాలు
* అసంపూర్తి పనులతో అందుబాటులోకి రాని వైనం
* అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

**నిజామాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అన్నట్లుగా.. పల్లెల నుండే దేశానికి పేరుతెచ్చే క్రీడాకారులు తయారవుతారనే నమ్మకంతో ఊరుకో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రతి పల్లె నుండి అన్ని క్రీడల్లో ప్రతిభాంతులైనా క్రీడాకారులను తయారు చేసేందుకు క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి సర్కార్ శ్రీకారం చుట్టింది. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి క్రీడలు నిర్వహించేందుకు మైదానాలను ఏర్పాటు చేయలనే ఉద్దేశ్యంతో పనులను వేగవంతం చేసింది. కానీ పాలకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం లక్ష్యానికి గండిపడింది. క్రీడా మైదానాలు లేక క్రీడల నిర్వహణ, క్రీడాకారులు లేకుండా పోయింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాల పరిస్థితి ఈ విధంగా ఉంది. మైదానాల్లో మాత్రం వరి ధాన్యం కుప్పలు పోయడం, కొన్ని గ్రామాల్లో అయితే పనుల నిర్మాణాలు చేపట్టకపోవడంపై అధికారులకు ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుంది. పనులు పూర్తి చేసుకుని క్రీడలు నిర్వహించేందుకు అందుబాటులోకి వస్తే ఎంతో మంది క్రీడాకారులు తయారవుతారు. కానీ అలాంటి చర్యలు తీసుకునేందుకు పాలకులు, అధికారులు ముందుకు రావడం లేదు. వాలీబాల్, ఖోఖో, ఫుట్‌బాల్, వ్యాయామం చేసుకునేందుకు సైతం క్రీడా ప్రాంగణాలు ఉపయోగపడతాయి. క్రీడా ప్రాంగణాలు పూర్తయితే వాటిలో ఇప్పటి వరుకు ఎలాంటి క్రీడలూ నిర్వహించకపోవడం, క్రీడాకారులను తయారు చేసేందుకు అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదనీ యువకులు ఆందోళన్య వ్యక్తం చేస్తున్నారు. క్రీడా ప్రాంగణాల నిర్మాణాలు నిర్మించేందుకు ఈజీఎస్ నిధులు కావడంతో త్వరతగతిన చేసిన పనులకు నిధులు రావనే బెంగతో ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదు. ఇప్పటికి చేసిన పనుల బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలయ్యామని పలువురు సర్పంచులు వాపోతున్నారు. అందుకే మిగతా క్రీడా ప్రాంగణాలు చేసేందుకు ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికైనా చేసిన పనులకు బిల్లులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేసి, క్రీడలు నిర్వహించి క్రీడాకారులను తయారు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని యువకులు కోరుతున్నారు.



# ఆగ్రహించిన అన్నదాత

**- జాలి పట్టి తరుగు తీస్తున్నారు - రెండు గంటలపాటు రహదారి దిగ్బంధం చేసిన రైతులు - రైతులను ఈడ్చుకెళ్ళిన పోలీసులు - పోలీసుల అతి ఉత్సాహం**





**కామారెడ్డి ప్రతినిధి, ప్రభాతవార్త**

తాము ఎండకు ఎడీ, వానకు తడిచి ఎంతో కష్టపడి. వరి ధాన్యాన్ని పండిస్తే ఏసీల కింద ఉండే అధికారులు, పారులు తమ కష్టాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. శనివారం మాచారెడ్డి మండల రైతులు తాము తూకం పెట్టే వడ్లల్లో నుండి నాలుగు కిలోల నుండి ఏడు కిలోల వరకు తరుగు తీస్తున్నారని, ఇప్పటికే తాము అతివృష్టి, అనావృష్టిల వల్ల నష్టపోయామని , వడ్లను జాలి పట్టిన తరుగు తీయడం ఏమిటని ఆగ్రో వ్యక్తం చేస్తూ, తూకమైన ధాన్యాన్ని సైతం, అధికారులు ధాన్యం బస్తాలను రైస్ మిల్లర్లు తరలించక పోవడాన్ని నిరసిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం చెప్పిన దానికన్నా మిల్లర్లు ధాన్యాన్ని ఎక్కువగా తూకం చేస్తు న్నారని ఆరోపించారు. ధాన్యాన్ని తిప్పి పంం ి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రధాన రహదారిని దిగ్బంధించి రాస్తారోకో చేపట్టారు. సుమారు మూ డు గంటల పాటు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. అధికారులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీ సులు రైతులను సము దాయించే ప్రయత్నం చేసినా రైతులు పట్టు వీడలేదు. ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకుని అక్కడికి తహసీల్దార్ వచ్చినా రైతుల ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆందోళన కొనసాగించారు. మూడు గంటల పాటు రైతులు ఆందోళన చేపట్టడంతో వాహనాలు భారీగా నిలిచిపోయి రవాణాకు ఆటంకం ఏర్పడింది. పోలీసులు రైతుల్ని ఎంత సము దాయించినా వినిపించుకోకపోవడంతో రైతులను పక్కకు తప్పించే ప్రయత్నం చేశారు. దాంతో రైతులు రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. పోలీసులు ఎన్ని సార్లు చెప్పినా వినిపించుకోకపోవడంతో రైతులను బలవంతంగా లాక్కెళ్లి పోలీ సు జీపులో పడేయడంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. రైతులను లాక్కెళ్లి జీపులో వేసే క్రమంలో రైతులు ప్రతి ఘటి ంచారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులంటే అంత చులకనా అంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తహ సీల్దార్‌ను రైతులు నిలదీశారు. తహసిల్దార్ కలుగజేసుకుని సివిల్ సప్లయ్ అధికారులను పిలిపించగా రైతులతో మాట్లా డారు. రైతుల సూచన మేరకే ధాన్యం తూకం వేస్తా మని, ధాన్యం రైస్‌మిల్ నుంచివాపస్ రా కుం డా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

## ఉచిత న్యాయ చైతన్య సదస్సు

**కామారెడ్డి ప్రతినిధి, ప్రభాతవార్త**

కామారెడ్డి సబ్ జైల్ లో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ ఆదేశాల మేరకు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ కామారెడ్డి జిల్లా చైర్మన్ ఎస్ , ఎన్ శ్రీదేవి సూచనల మేరకు న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. శనివారం కామారెడ్డి జిల్లాలోని సబ్ జైల ఉపకారాగారంలో అండర్ ట్రయల్ ముద్దాయి లకు కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ చైతన్య సదస్సు నిర్వహించరు . ఇట్టి కార్యక్రమానికి సూపర్డెంట్ గంగా కిషన్ అధ్యక్షత వహించగా సబ్ జైల్ లీగల్ హెడ్ క్లినిక్ న్యాయవాదులు టి చంద్రశేఖర్, ఎం.ఏ. సలీం లు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ముద్దాయిలకు పలు సూచనలు సలహాలు అందించారు. అలాగే ముద్దాయిలు జైలు జీవితం శాశ్వతం కాదని అలాగే జైలు నుండి బయటికి వచ్చినాక సమాజంలో గౌరవంగా బతకాలని పలు సూచనలు ఇచ్చారు. వివిధ చట్టాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ అథారిటీ సిబ్బంది,పాల్గొన్నారు.




## ఊరపోచమ్మ ఆలయానికి మరమ్మతులు



**సిరికొండ, నవంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని కుర్దుల్ పెట్ గ్రామంలోని పోచమ్మ ఆలయంలో ఉత్సవ విగ్రహాల క్రింది భాగంలో సిమెంటు చెడిపోయి విగ్రహాలు నిలబెట్టుటకు ఇబ్బందులు జరుగుతున్నాయని, గ్రహించి జిల్లా ఆర్థిక మరియు ప్రణాళిక సంఘం సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ఆదేశాను సారం స్థానిక ఎంపీటీసీ గాండ్ల సతీష్ పటేల్ తన సొంత డబ్బులు సుమారు 20వేల రూపాయలతో ఆలయంలో మర మ్మతులు శనివారం రోజున చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ ంలో నెలకొన్న ఈ సమస్యను సత్వరం పరిష్కరించాలని ఉద్దేశంతో జగన్ దృష్టికి తీసుకెళ్లానని, వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించడంతో తాను సొంత డబ్బులతో ఈ మరమ్మతులు చేపట్టినట్లు ఎంపిటిసి సతీష్ పేర్కొన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలైన, అభివృద్ధి చేయించడంలో తాను ముందుంటానని, తనకు ఓటు వేసి నమ్మకంతో ఎన్నుకున్న ప్రజలను మోసం చేయనని తెలిపారు. గ్రామ పోచమ్మ ఆలయంలో మరమ్మత్తురు చేపట్టిన గ్రామ ఎంపీటీసీని గ్రామస్తులు అబి నందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

# విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది

### బీడీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.ప్రవీణ్

**కామారెడ్డి ప్రతినిధి, ప్రభాతవార్త**

దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో .బీడీఎస్ఎఫ్ మండల కమిటీనీ ఎన్నుకోన్నారు. ఈ నూతన కమిటీ. ఏర్పాటు సందర్భంగా బీడీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రవీణ్ మాట్లాడుతూ. ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా ప్రవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడాన్ని ప్రభుత్వం చాతకని వ్యవస్థకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోకపోవడం చాలా దారుణం అన్నారు. కళాశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యారంగం పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసి ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానం 2020 బి డి ఎస్ ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. విద్యా వ్యవస్థకు అరకొర నిధులు కేటాయించిన వాటి అమలులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. విద్యను పూర్తిగా కాషాయకరణ చేసి అగ్రకుల ఆధిపత్య వర్గాలకు విద్యావ్యవస్థను అప్పజెప్పే ప్రయత్నాన్ని అంగీకరించబోమని ఆయన హెచ్చరించారు. విద్యా ,వైద్యాన్ని ఉచితంగా అందించాల్సిన ప్రభుత్వాలు విద్యారంగని పూర్తిగా అంగట్లో సర్కులాగా తయారు చేస్తున్నారన్నరు. ఈ విధానం ప్రజాస్వామ్యసకు మంచిది కాదన్నారు. ఇకనైనా ప్రభుత్వాలు మేల్కొని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి విద్య రంగాన్ని పటిష్టం చేసి అట్టడుగు వర్గాల పిల్లలకు విద్యను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీడీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, అవసరమైతే విద్యాశాఖ మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎం.నరేష్, మధు యాదవ్, సెక్రెటరీ ఇర్ఫాన్ ,జాయింట్ సెక్రెటరీ సాయి కుమార్, కమిటీ సభ్యులు మధు,సతీష్, నవీన్ సాయి దీప్తి, శ్రీవాణి, నికిత, పూజ, విజయ్, ఉదయ్ కిరణ్, కార్తీక్‌గౌడ్, రాహుల్, పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**సిరికొండ, నవంబర్ 5 ప్రభాతవార్త**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని సిరికొండ మండల జడ్పిటిసి మాన్సింగ్ అన్నారు. మండలంలోని తూంపల్లి సహకార సంఘం పరిధిలోని పాకాల గ్రామంలో శనివారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక జడ్పిటిసి మాట్లాడుతూ.... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం, దళారులకు అమ్మి మోసపోతున్నారని, ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ, మద్దతు ధరను కల్పిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి మాలావత్ మాన్సింగ్ నాయక్, జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు బాణావత్ మంజుల, తూంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రాములు నాయక్,, పాకాల సర్పంచ్ కిరిబాయి బాలకిషన్, డైరెక్టర్ బాధావత్ రూప్సింగ్, భుక్యచందర్, బాణావత్ మోజిలాల్, సీఈవో దేవిలాల్ సిబ్బంది నరేష్, మహిపాల్, టిఆర్ఎస్ నాయకులు గాండ్లరాజు, గ్రామస్తులు కార్తిలాల్ ,రవి రూప్ సింగ్, లక్పతి పాల్గొన్నారు.

## ఈ నెల 9న మండల సర్వసభ్య సమావేశం

**నిజాంసాగర్ నవంబర్ 5, ప్రభాతవార్త:**

నిజాంసాగర్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 9వ తేదీన ఉదయం 10:30 నిమిషాలకు నిర్వ హించడం జరుగుతుందని ఎంపీడీవో నాగే శ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపిపి పట్లోల్ల జ్యోతి దుర్గారెడ్డి అధ్యక్షతన జరగనున్న సమావేశానికి గౌరవ ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్ లు హాజరు కావాలన్నారు. జడ్పీ చైర్ పర్సన్ దఫేదర్. శోభ రాజు, జుక్కల్ ఎమ్మెల్యే అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హన్మంత్ షిండే ముఖ్య అతిథిగా హాజం వుతున్నారని తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు అందరు విధిగా హాజరు కావాల్సిందిగా కోరారు.

## హాకీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**సిరికొండ,నవంబర్ 5, ప్రభాతవార్త**

సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల పి ఈ టి నగేష్ తెలిపారు. ఇటీవల అక్టోబర్ 29 నుండి 31 వరకు తేదీల్లో ఆర్మూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయికి జూనియర్ బాలికల పోటీలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో బాణావత్ వెన్నెల, మాలవత్ మమత, మరియు స్టాండ్ బై గా రాధారపు అర్చన ,రాదారపు రాజశ్రీ విద్యార్థులు జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారన్నారు. జాతీయస్థాయి హాకీ పోటీలకు తుంపల్లి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల గ్రామ సర్పంచ్ బాలమణి మల్లేష్, ఎంపిటిసి లింగం, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, క్రీడ విద్యార్థులను అభినందించారు.





## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**సిరికొండ, నవంబర్ 5 ప్రభాతవార్త**

ఇటీవల నిజామాబాద్ జిల్లా ఉత్తమ పిఇటి అవార్డు పొందిన తూంపల్లి పిఇటి నాగేష్ కి శనివారం రోజున హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ మెంబర్స్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హార్ట్ ఫౌండర్ శ్రీకాంత్ మాట్లాడుతూ హాకీ నేషనల్ లెవల్ 30, స్టేట్ లెవల్ 130 మా ఊరి విద్యార్థులను పంపడానికి ఎంతో కృషి చేసిన నాగేష్ తూంపల్లి పి.ఇ.టి గా రావడం మా ఊరి అదృష్టంగా భావిస్తున్నం అని అన్నారు.అలాగే హాకీ టిమిండియా తరుపున మా ఊరి క్రీడాకారులు కూడా ఆడి ఊరికి గొప్ప పేరు తెచ్చె విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ మెంబర్స్ గంగాధర్,వినోద్, హరీష్,బాలరాజు, రవి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## సత్యశోధక్‌లో దాశరథి వర్ధంతి



**సిరికొండ నవంబర్ 5 ప్రభాతవార్త**

సత్యశోధక్ పాఠశాలలో దాశరథి కృష్ణమాచార్య 35వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్ని ధారగా మలిచి తొలి దశ ఉద్యమంలో ఉప్పెన లాంటి సాహిత్య భావంతో ప్రజలను చైతన్య పరిచి, తెలంగాణ కోసం సాహిత్యధారతో మమేకం చేసిన గొప్ప కవి దాశరథి అని సత్యశోధక్ పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్ నర సయ్య అన్నారు. మొదటగా పాఠశాల చైర్మన్ దాశరథి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ.. పద్యాన్ని పదునైన ఆయుధంగా మలుచుకొని తెలంగాణ విముక్తి కోసం నిరంకుశ నిజాం పాలన జైలు గోడలపై నిర్భయంగా నా తెలంగాణ కోటి రతనాల వీణ గర్వంగా ప్రకటించిన ధీరుడు దాశరథి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సౌభాగ్యం కొరకు సకలజనుల పురోగతికి అసమానతలు లేని సమాజ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరం గురుతరమైన బాధ్యతను నిర్వర్తించి తెలంగాణ అమరవీరులకు నిజమైన నివాళులర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్ఐకి సన్మానం



**సిరికొండ,నవంబర్ 5, ప్రభాతవార్త**

సిరికొండ మండలంలో మాల కులస్తులకు పోలీస్ స్టేషన్లో అన్యాయం జరగకుండా చూడాలని సిరికొండ మాల మహానాడు మండల అధ్యక్షుడు ములుగు రాజేశ్వర్ అన్నారు. ఇటీవల సిరికొండ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ నరసింహులను మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శాలువా పూలమాలతో తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం మహానాడు సంఘ సభ్యులు ఎస్సైని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్ సంఘ సభ్యులు రిక్క సామెల్, భాస్కర్ ,నీరటి సామెల్, నారాయణ, వెంకటేష్ ,మోహన్, ధనుంజయ్ ,పులి నరసయ్య, అరుణ్ ,సునీల్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను పరామర్శించిన అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాతృమూర్తి గంప రాజవ్వ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా తన తల్లి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకుని, మనోధైర్యంతో ఉండాలని, గంప రాజవ్వ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. అర్బన్ ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్ ఉన్నారు.

## భారత్ జోడో యాత్రకు పెద్ద ఎత్తున తరలి రావాలి

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



మండలంలోని పెద్ద మల్లారెడ్డి నుండి ఆదివారం, మరియు సోమవారం రెండు రోజుల పాటు జుక్కల్ నియోజక వర్గంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన జోడొ యాత్రకు కాంగ్రెస్ పార్టీ నాయ కులు, పార్టీ సానుభూతి పరులు, ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాపనోళ్ల స్వామి పిలుపు నిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## మాతమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

పట్టణానికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్ద బచ్చగారి రామ్ రెడ్డి శనివారం మండల కేంద్రంలోని గిద్ద హరిజనవాడలో ఉన్న మాతమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు ఆర్థిక సహాయంగా 52 వేల ఒక వంద 16 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు హైకోర్టు న్యాయవాది రామ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్ రెడ్డి, సిద్ధారెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొట్టి గిని శంకర్, ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హత్య ఎవరు చేశారు..?

- బంధువులా.. రాజకీయ నాయకులా..?
- విచారణలో పోలీసులు
- బంధువులేనని కుటుంబ సభ్యులు
- రాజకీయ కక్ష సాధింపని రాజకీయ నాయకులు



**కామారెడ్డి ప్రతినిధి, ప్రభాతవార్త**

మాచారెడ్డి మండలం లోని ఎల్పుగొండ గ్రామంలో శుక్రవారం జరిగిన హత్యా మిస్టరీగా మారింది. నిమ్మ మల్లయ్యపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి దారుణంగా హత్యా చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాచారెడ్డి మండలంలోని ఎల్పుగొండ గ్రామంలో దళిత నాయకుడు నిమ్మ మల్లయ్య ఎస్సీ (మదిగ) ఎల్పుగొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారు. శుక్రవారం రాత్రి మల్లయ్య తో పాటు అతనికి వరుసకు సోదరుడు అయ్యే రాములను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని వెళ్తుండగా వైకుంఠ దామం దగ్గర గుర్తు తెలియని దుండగులు మరణ ఆయుధాలతో నిమ్మ మల్లయ్య పై దాడి చేయగా అతనితోపాటు ద్విచక్ర వాహనంపై ఉన్న వరుసకు సోదరుడైన నిమ్మరాములకు చెవులు తెగిపోయాయని మల్లయ్య అక్కడే మృతి చెందాడని తెలిపారు.గ్రామంలో భూమి తగాదాలు విషయంలో ఓ రాజకీయ నాయకుడు మల్లయ్య భూమినీ కబ్జా చేసి తిరిగి అయనను పోలీస్ స్టేషన్లో కేసులో ఇరికించారు , అధికార పార్టీ రాజకీయ నాయకుల ఒత్తిడితో మల్లయ్య పై కేసు నమోదు చేసి పోలీసులు మల్లయ్య ను జైల్లో కు పంపారు. మల్లయ్య కోర్ట్ నుండి విడుదలయ్యారు. అయిన మాచారెడ్డి పోలీసులు రాజకీయ ఒత్తిడితో మల్లయ్య ను నీదే తప్పు అంటూ తిరిగి వేధింపులకు గురి చేశారు. వేధింపులు తట్టుకోలేక భరించలేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాడని గ్రామస్తులు పేర్కొన్నారు. మల్లయ్య కు భార్య ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. శుక్రవారం రాత్రి హత్య జరిగిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని శనివారం ఉదయం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

**ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యుల ధర్నా..**

తమ కుటుంబ పెద్దను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారిని వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులు ధర్నా చేశారు. గ్రామంలో మంచి దళిత సంఘాల నాయకుడని గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే వ్యక్తి గ్రామంలో అబివృద్ధి చేయలనే తపనతో ఉండే మంచి మనిషి మల్లయ్య అని గ్రామస్తులు పేర్కొన్నారు. మల్లయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం

## జడ్పీ మాజీ చైర్మన్ దఫేదర్ రాజు



**నిజాంసాగర్ నవంబర్ 5, ప్రభాతవార్త:**

విద్యార్థుల సౌకర్యార్థం కోసం పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తామని ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దఫేదర్ రాజు అన్నారు. శనివారం నిజాంసాగర్ మండలంలోని మహమ్మద్ నగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో పరిశీలించి శుభ్రం చేయించాలని పంచాయతీరాజ్ ఎఈ మారుతిని ఆదేశించారు. మరుగుదొడ్లు మరమత్తులతోపాటు పైప్ లైన్ మరమ్మతులు చేయించాలని సూచించారు. గదులను పరిశీలించి పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం అమర్ సింగ్ వివరాలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ దేవిసింగ్, పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్ గౌడ్ ,సంతోష్ కుమార్ ,సింగల్ విండో చైర్మన్ వాజిద్ అలీ, నాయకులు.ఎఫ్తేకార్, కాశయ్య, మహేందర్,దఫేదర్ విజయ్, రామాగౌడ్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సాయిలు, ఉప సర్పంచ్ హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అడవులను నరికితే కఠిన చర్యలు తప్పవు

**ఎల్లారెడ్డి, ప్రభాతవార్త**



అడవిలో ఉన్న చెట్లను నరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పిసిసిఎఫ్ మీర్ సింగ్ మీరు. అన్నారు శనివారం లింగంపేట్ మండలంలోని మాలోత్ తాండ నల్లమడుగు పెద్ద తండా గ్రామాలలో కంపార్ట్ మెంట్ నెంబర్ 731 లో జరుగుతున్న పోడు భూముల సర్వేను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ప్రస్తుతం కబ్జాలో ఉండి పంట పండిస్తున్న వారు గతంలో కబ్జాలో ఉన్న వారి కి మాత్రమే సర్వే చేయాలని కొత్తగా ఎవరైనా అడవవులను నరుకుతే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ఎల్లారెడ్డి ఫారెస్ట్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి ఫారెస్ట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని ఎవరైనా అడవిలో చెట్లను నరికితే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. సి సి,ఎఫ్ సైదులు, డిఎఫ్ఓ నికిత ,ఎఫ్ డి ఓ గోపాలరావు ,ఎఫ్ఆర్ఓ ఓంకార్ ,ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాల ద్వారానే హక్కులు సాధించబడతాయి

## అంగన్వాడి జిల్లా మహాసభలో వక్తల పిలుపు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**



తిలక్ గార్డెన్ లోని న్యూ అంబేద్కర్ భవన్లో అంగన్వాడి ఉద్యోగుల ఆరవ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే పద్ధతుల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి పేద మధ్యతరగతికి చెందిన నిరుపేదలకు అందించే పౌష్టికాహారం అందకుండా చేస్తున్నారని పూర్తిగా ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే చర్యల్లో భాగమేనని విమర్శించారు. జిల్లాలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పైన ఐక్యంగా పోరాటాలు చేయడం ద్వారా మాత్రమే తమ హక్కులు కాపాడుకోగలుగుతారని వారు అన్నారు. జిల్లాలో ఉన్న బకాయి బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. విత్తనాల పెంపుదల కొరకు ఉద్యోగ భద్రత కొరకు, సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లింపులకు పోరాటాలను నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో ఐసిడిఎస్ పరిరక్షణతో పాటు కార్మిక హక్కుల కొరకు ఉద్యోగ భద్రత కొరకు ఐక్య పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జై శంకర్ గౌడ్, ఏం గోవర్ధన్, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు దేవగంగు, స్వర్ణ, చంద్రకళ తదితరులతోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

**నూతన జిల్లా కమిటీ ఎన్నిక..**

జిల్లా మహాసభ అనంతరం అంగన్వాడీ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగ ఏ. రమేష్ బాబు, జిల్లా అధ్యక్షులుగా కే దేవగంగు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి చంద్రకళ ప్రధాన కార్యదర్శిగా పి స్వర్ణ, కోశాధికారిగా సూర్య కళ ఉపా ధ్యక్షులుగా మంగ, శివరాజమ్మ, గోదావరి సహాయ కార్యదర్శులుగా జ్యోతి ,విజయ, విక్టోరియా సలహాదారులుగా రాజ సులోచన, నూర్జహాన్ లతోపాటు మరొక పదిమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## ఘనంగా రాజరాజేశ్వర వార్షికోత్సవ వేడుకలు

**ధర్పల్లి, ప్రభాతవార్త**



ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో మంచాల గుట్ట శివగంగ సమేత రాజరాజేశ్వర 15వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.. పాడి పంటలు దిగుబడి రావాలని గ్రామస్తులు ప్రతి యేటా శివపార్వతుల బోనాల జాతర నిర్వహించడం సంప్రదాయం ఈ వేడుకలను శనివారం భక్తి శ్రద్దల మధ్య జరుపుకున్నారు.. సంప్రదాయ దుస్తులు ధరించి, నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.. రామడుగు ప్రాజెక్టు గ్రామాల్లో మహిళలు బోనాలు ఎత్తుకొని వీధుల గుండా ఊరేగి, పాటలు పాడుతూ శివ పార్వతుల గుడి కొండమీదికి ముందుకు సాగారు.. అనంతరం బోనాలతో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.... గ్రామస్తులు ప్రతి ఏటా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని ఆయన తెలిపారు.. గుడి నిర్మాణల కోసం ఎండోమెంట్ నుండి ఎక్కువ నిధులు తెచ్చానని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జగన్,ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, ఎంపీపీ నల్ల సారిక, వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, తెరాస నాయకులు పీసు రాజ్ పాల్ రెడ్డి,నల్ల హనుమంత్ రెడ్డి, మనోహర్ రెడ్డి, పుప్పాల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను పరామర్శించిన డిసిసిబి చైర్మన్



**బిక్కనూర్, ప్రభాతవార్త :**

ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తల్లి గంప రాజమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి దంపతులు శనివారం బస్వాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా రాజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డిసిసిబి చైర్మన్ వెంట డిసిసిబి డైరెక్టర్ లింగాల కృష్ణ గౌడ్ బాన్సువాడ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను పరామర్శించిన ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్



**ఎల్లారెడ్డి ప్రభాతవార్త,**

కామారెడ్డి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తల్లి రాజమ్మ, శుక్రవారం మృతి చెందడంతో శనివారం సాయంత్రం ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ స్వంత గ్రామం బస్వాపూర్ లో కలిసి ఆయనను పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ తోో పాటు ఎల్లారెడ్డి తెరాస నాయకుల్ను అరవింద్ గౌడ్ ,ఇమ్రాన్ లు పాల్గొననారు. లై ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తల్లి రాజమ్మ మృతి చెందడంతో ఈ రోజు సాయంత్రం ఎల్లారెడ్డి మున్పాల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ స్వంత గ్రామం బస్వాపూర్ లో కలిసి ఆయనను పరామర్శించారు. ఆయనతో అరవింద్ గౌడ్ ,ఇమ్రాన్ లు పాల్గొననారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



**ఎల్లారెడ్డి,ప్రభాతవార్త**

అతివేగంతో ఆటో చెట్టుకు ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. శనివారం ఎల్లారెడ్డి మండల పరిధిలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రధానరహదారిపై పోసాని పల్లి సమీపంలో ఎల్లారెడ్డి నుంచి లింగంపేట్ వైపు వెళ్తున్న ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టింది.ఆటోలో ప్రయాణిస్తున్న వారికి తీవ్రంగా గాయాలయ్యాయి. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## దళిత బంధు యూనిట్ పంపిణీ



**నిజాంసాగర్ నవంబర్ 5, ప్రభాతవార్త:**

నిజాంసాగర్ మండలంలోని మహమ్మద్ నగర్ గ్రామంలో దళిత బంధు పథకం కింద బూర్గుల్ గ్రామానికి చెందిన సుధాకర్ కు కారును మంజూరు కావడంతో శనివారం ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దఫేదర్ రాజు చేతుల మీదుగా తాళంను లబ్ధిదారునికి అందజేశారు. అనంతరం ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దఫేదర్ రాజు,మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోల్ల దుర్గా రెడ్డిని శాలువా కప్పి లబ్ధిదారుడు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వాజిద్ అలీ, విజయ్ కుమార్, కాశయ్య ,మహేందర్, రామా గౌడ్,అఫ్జల్,ఎఫ్తేకార్, ఆంజనేయులు, మనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సీటు సాధించిన దళిత విద్యార్థికి సన్మానం

**కామారెడ్డి, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మండలం మద్నూర్ కేంద్రానికి చెందిన స్వప్నిల్ వైద్య విద్య (యం.బి.బి.యస్.) లో సీటు సాధించి చదువుకు పేదరికం , ఆర్థికం ఆటకం కాదని మరో సారి నిరూపించడం జరిగింది. చదవాలనే దృఢనమ్మకం, పట్టుదల, కృషి , లక్ష్యం ఉంటే చదువు తో ఏదైనా సాధించడం సులభం అని స్వప్నిల్ నిరూపించడం జరిగింది. మద్నూర్ కేంద్రానికి చెందిన శోభ ( ఏ.యన్.యం) వైద్య శాఖలో విదులు నిర్వహిస్తూ తన ముగ్గురు పిల్లలకు ఉన్నత చదువులు చదిపించాలని ఇటు ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తూ డో%శీ%గ్లీ ప్రభుత్వ ఆసుపత్రి సెక్టార్ లోని ఆయా గ్రామాలలో వైద్య చికిత్సలు అందిస్తూ మరో పక్కా తన ముగ్గురు పిల్లలను చదువు బాధ్యతలు మోస్తూ చదువు నేర్పించడం జరిగింది. ఒక కొడుకు డాక్టర్ చేసి గ్రామ స్థాయిలలో వైద్యం పేదలకు అందాలనే లక్ష్యం తో స్వాప్నిల్ కు ఇంటర్ లో బైపీసీ లో చేర్పించి నిట్ లో మంచి మార్కులు సాధించి కరీంనగర్ జిల్లాలోని రామ గుండం ( ప్రభుత్వ) వైద్య శాలలో ఉచిత సీటు సాధించడం లో తల్లి శోభ ( చిన్నమ్మా జ్యోతి శివ శంకర వాగ్మరే) కృషి ఎనలేనిది. స్వప్నిల్ యం.బి.బి.యస్. సీటు ప్రభుత్వ కళాశాలలో రావడంతో మద్నూర్ పిఆర్టియు మహిళ మండల అధ్యక్ష్యురాలు జ్యోతి వాగ్మరే , ఇతర మహిళ ఉపాధ్యాయులు రామేశ్వరి , బాగ్యా , శివ శంకర వాగ్మరే స్వప్నిల్ కు శాలువా తో సన్మానం చేసి వైద్య విద్య పూర్తి చేసి ఆదర్శ వైద్యుడి గా పెరు సాధించాలని కోరారు.